# అల్లరి ALLARI



## చెప్పుకోండి

- చూస్తే ఒకటి. చేస్తే రెండు.
  తలకూ తోకకూ
  ఒకటే టోపీ?
  **- పెన్ను**
- ముక్కు మీదికి ఎక్కు.
  ముందుర చెవులు నొక్కు.
  టక్కు నిక్కుల సోకు..
  జారిందంటే పుటుక్కు?
  **- కళ్లజోడు**
- గోడకు గొలుసు పండు?
  **- లాంతరు**

## పెద్దల మాట



ఉదయం లేవగానే
నిన్న చేసిన తప్పును
గుర్తు చేసుకో! ఆ తప్పు
ఇక పునరావృతం కాదు.
**• ఆస్కార్ వైల్డ్**

## మీకు తెలుసా?



మనుషుల్లో ఎన్నోరకాల భయా (ఫోబియా)లు ఉంటాయి. కొందరు తాము అందంగా లేమనీ, తమ ఫొటోలు ఏమాత్రం బాగుండవని భావిస్తుంటారు. భయంతో కెమెరాకు ముఖం చాటేస్తుంటారు కూడా. ఇలా భయపడటాన్ని 'స్కోపాఫోబియా' అంటారు.

## తేడాలు కనిపెట్టండి



**ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు చిత్రాల్లో 6 తేడాలున్నాయి. అవేంటో కనిపెట్టండి.**

## జతచేయండి



**కింది బొమ్మలను వాటి సరైన నీడలతో జతచేయండి**

**ఇగో.. పరమానందయ్య,** ఆయినె సిష్యుల కతలు మీకు ఎర్కేగదనుల్ల! గసొంటిదే కన్నడ బాస కతిది. ఇవి 'గంపరు' కతలన్నట్టు! గంపరు పెండ్లాం ఇంట్ల అంట జేత్తున్నది. రాల్చిప్పల సూడంగనే ఉప్పు అయిపేయిందని ఎర్కయింది. ఉప్పులేని బువ్వకూర సయుండదాయె! గంపరు సిష్యుల్ని విలిశి.. పక్కూరు సావుకారు తానికి వోయి సవశేరంత సొక్కం ఉప్పు దెమ్మని పైసలిచ్చింది. సావుకారు తానికి వోయి ఉప్పయితె గొన్నరుగనీ.. అది సొక్కమా? గాదా? ఆళ్లకు తెల్వదాయె! ''సొక్కమేనా? మంచి దేనా?'' అంట సావుకారును మాలెస్క అడిగిండ్లు. నెత్తినోరు గొట్టుకుంట ఆయినె ఎంత జెప్పినా.. మల్ల మల్ల అదే అడుగవట్టిండ్లు. సావుకారికి ఆష్టకచ్చి.. ''సొక్కం గాకుంటె బువ్వకూర అండుకున్నప్పుడు కడుక్కొని సూడుండ్లి గనీ.. నన్ను గిట్ల ఒర్రీయకుండ్లి!'' అంట గదిమిండు. 'నువ్వద్దే!' అనుకుంట ఎన్కకు మర్రిండ్లు సిష్యులు. తొవ్వల ఆళ్లు ఆగు దాటాలె! అంతట్లకే ఒకనికి ఓ ఇకమతు దోశింది. 'ఉప్పును ఇంటికి వోయినంక ఎందుకు కడుగుడు? ఆగులనే కడుక్కొని వోతె అయిపాయె!' అనుకొని.. ఉప్పు ముల్లెను ఆగు నీళ్లల్ల ముంచి, రెండు శేతులతోని గట్టిగ రాశిండ్లు. అచ్చిన పని అల్కగ అయినందుకు మస్తు ఖుషీతోని ఇంటిబాట వట్టిండ్లు. అంటింట్లకోయి అమ్మగారికి.. ''ఇంగో! సొక్కం ఉప్పు!'' అంట ముల్లెను శేతుల వెట్టిండ్లు. ఆమె ముల్లిప్పి జూత్తె.. అండ్ల ఏం లేకపోయెటాళ్లకు కండ్లు దేలేశిండ్లు సిష్యులు. ఉప్పు యాడవోయిందోనని ఆళ్లు ఇప్పటికీ తొవ్వంట లెంకుతనే ఉన్నరు.

# సొక్కముప్పు

... ✍ పత్తిపాక మోహన్




## టంగ్ ట్విస్టర్స్

Nine nice night
nurses nursing
nicely

## పద్యం - భావం

**నీచగుణములెల్ల నిర్మూలమైపోవు**
**కొదవలేదు సుజన గోష్ఠి వలన**
**గంధ మలద మేనికంపడగినయట్లు**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం :** సుగంధ భరితమైన చందనాన్ని శరీరానికి పూసుకుంటే.. దేహానికుండే దుర్వాసన పోతుంది. అలాగే సుజనుల గోష్ఠి వల్ల మనలోని చెడు గుణాలన్నీ దూరమైపోతాయి. అందుచేత ఎల్లప్పుడూ సజ్జనుల సాంగత్యాన్నే కోరుకోవాలి.